మన మీ..
వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం
02 నవంబర్ 2026

పేజీలు : 4

@mvaartanews

www.mivaartanews.com

రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం.

- సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.





ఖమ్మం నవంబర్ 01 మీ వార్త ప్రతినిధి:

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు దేశాన్ని అభివృద్ధి పరంగా తీవ్ర అధోగతి పాలు చేస్తున్నాయని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు విమర్శించారు. ఖమ్మం మంచికంటి భవన్‌లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ జిల్లా ప్లీనరీ సమావేశంలో ఆయన కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య, ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. అంతర్జాతీయంగా కార్పొరేట్ వ్యవస్థకు నాయకుడిగా ఉన్న ట్రంప్ అనుసరిస్తున్న విధానాలకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి, భారతదేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతోందని దుయ్యబట్టారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారపోస్తూ, వారి ఏకఛత్రాధిపత్యాన్ని ప్రోత్సహిస్తూ విద్య, వైద్య, వ్యవసాయ రంగాల నడ్డి విరిచే చర్యలను సమర్థిస్తోందన్నారు. తమ న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై దౌర్జన్యంగా అణచివేతకు పాల్పడుతోందని, ఎస్.ఎఫ్.ఐ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని మొదటగా ప్రశ్నించిందని గుర్తుచేశారు.ఓట్ల నమోదు ప్రక్రియ సర్ ను దేశంలోని ఓటర్ల తొలగింపునకు కుట్రగా వాడారని, ఈ క్రమంలో దేశంలో సుమారు 13 కోట్ల మంది ఓటర్లను, తెలంగాణ రాష్ట్రంలో 70 లక్షల వరకు ఓట్లను తొలగించారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సిపిఐ ఎం ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తోందని తెలిపారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన, ఓటర్ల తొలగింపుపై మొదటగా సిపిఐ ఎం పార్టీయే అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలను సమాయత్తం చేసి, అఖిల పక్షాల ఆధ్వర్యంలో కేంద్రానికి వ్యతిరేకంగా భారీ ఎత్తున ఆందోళనలు నిర్వహించిందని గుర్తుచేశారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ఆందోళనలు చేయడంలో పార్టీ సఫలీకృతమైందన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్నికల్లో మద్దతిస్తున్న అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఉద్ఘాటించారు. త్వరలో నల్గొండలో జరగనున్న రైతు మహాసభలకు భారీ ఎత్తున జన సమీకరణ చేసి, సభను ఘన విజయం చేయాలని పిలుపునిచ్చారు.హత్యా రాజకీయాలపై రాజీలేని పోరాటం సిపిఐ ఎం పార్టీ నాయకుడు సామినేని రామారావు దారుణ హత్యా ఉదంతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి అనుసరిస్తున్న హత్యా రాజకీయాలపై తమ పార్టీ రాజీలేని పోరాటం చేస్తోందని పోతినేని సుదర్శన్ రావు స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, ఇటువంటి హత్యా రాజకీయాలను నిలదీస్తూ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.కరవు నివారణ చర్యలు చేపట్టాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ఎల్ నీ నో పరిస్థితుల కారణంగా కరువు పరిస్థితులు తీవ్రంగా వున్నాయని పేర్కొన్నారు. కరువు మండలాల్లోని రైతాంగాన్ని. వ్యవసాయ కూలీలను, ప్రజలను అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల కి నష్టపరిహారం చెల్లించాలని. కరవు పేరుతో బియ్యం, నిత్యవసర వస్తువుల ధరలు తీవ్రంగా పెంచుతూ,బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని చెప్పారు. అధిక ధరల తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, ఈ కరువు పరిస్థితిలో ధరల నియంత్రణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలని కోరారు.అన్ని రకాల వస్తువుల ధరలు ప్రజలకు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రేషన్ షాపుల ద్వారా ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం, 14 రకాల నిత్యావసర వస్తువులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. నవంబర్ 15వ తేదీన నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అఖిలభారత కిసాన్ మహాసభ ఆల్ ఇండియా మహాసభ సందర్భంగా లక్ష మందితో జరుగు బహిరంగ సభలో ఖమ్మం జిల్లా నుండి పదివేల మంది పాల్గొంటున్నారని చెప్పారు. రైతు సభను జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు సామినేని రామారావు హత్యపై సరైన దర్యాప్తు చేయకుండా, అసలైన దోషులను శిక్షించకుండా జిల్లా పోలీస్ కమిషనర్,కొంతమంది పోలీస్ యంత్రాంగం కట్టుకథ అల్లి ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. రాజకీయ హత్యను ఆర్థిక హత్యలుగా సృష్టిస్తున్నారని,ఇది పోలీస్ యంత్రాంగానికి సరైన పద్ధతి కాదన్నారు. ఇలా చేస్తే ప్రజల్లో ప్రజాస్వామ్యం పట్ల రాజ్యాంగం పట్ల నమ్మకం కోల్పోతారని, రాష్ట్ర ముఖ్యమంత్రి వాగ్దానం చేసినట్టుగా సరైన దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. సిట్ ను వెంటనే రంగంలోకి దింపి, హత్య పాల్పడిన అసలైన దోషులను పట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ హత్య ప్లాన్ వెనుక కాంగ్రెస్ ఆది నాయకత్వం పక్కాగా ఉందని ఆరోపించారు. హత్యపై సమగ్ర దర్యాప్తు చేయాలని, రామారావు భార్య పెట్టిన కేసు నిందితులను వెంటనే అరెస్టు చేసి వారిని విచారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర పోలీస్ అధికారులను, రాష్ట్ర ముఖ్యమంత్రిని నున్నా నాగేశ్వరరావు కోరారు.సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి. బుగ్గ వీటి సరళ బండి పద్మ. బండి రమేష్, వై విక్రం మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు. భూక్య వీరభద్రం బొంతు రాంబాబు, మడుపల్లి గోపాల్ రావు, మెరుగు సత్యనారాయణ, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా బాధ్యులు పిట్టల రవి, పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్రావు. ఎం సుబ్బారావు. చింతల చెరువు కోటేశ్వరరావు పిడిఎఫ్ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థి కొల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాల సాధన వెలుగులో పోరాడుదాం.

- నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధిద్దాం.

- యన్ డి నేత గౌని.

కొత్తగూడెం నవంబర్ 01 మీ వార్త ఆర్ సి:భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను రక్త తర్పణశీ చేసిన అమరవీరుల ఆశయాల సాధన వెలుగులో ప్రయాణించాలని ఆ వెలుగులోని నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈరోజు లక్ష్మీదేవి పల్లి మండలం మైలారంలో కామ్రేడ్ మడమి బూద్ర స్తూపం వద్ద ఉంగరావు జెండా ఆవిష్కరణ చేయగా, అనంతరం డివిజన్ నాయకురాలు కామ్రేడ్ సంధ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ భారత విప్లవ ఉద్యమంలో అనేకమంది పేదల సమస్యల పట్ల,భూమి సమస్య పరిష్కారం కోసం,శ్రమ దోపిడీ కి వ్యతిరేకంగా,దౌర్జన్యాలకు అనేక పోరాటాలు నిర్వహించారని ఎంతోమంది అమరవీరులు నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం వారు పోరాడారని వారన్నారు. విప్లవకారుల పోరాట ఫలితమే గోదావరి లోయ,శ్రీకాకుళం తెలంగాణ సాయుధ పోరాటం, నక్సల్స్ భరీ పోరాటం వెలుగులో 11 లక్షల 50 వేల ఎకరాల భూములను ఆదివాసి గిరిజన పేద, బడుగు బలహీన వర్గాలకు పంచి పెట్టారని అది విప్లవోద్యమంలో ఒక చరిత్ర అని ఆయన అన్నారు. భూమిల్ని పంచిపెట్టడమే కాకుండా మరి కొంతమందికి పోడుభూమి కొట్టించి, పంచి పెట్టారని ఆదివాసీ గిరిజనుల కోసం అటవీ హక్కుల చట్టాన్ని, 1/70, పిసా యాక్ట్ లాంటి చట్టాలు ప్రభుత్వం మెడలు వంచి పోరాటాలు చేసి చట్టాలను తీసుకువచ్చారని వారన్నారు.నేడు పాలకులు విప్లవకాలను అణిచివేస్తూ అరెస్టులు నిర్బంధాన్ని కొనసాగిస్తూ ఎన్కౌంటర్లు చేస్తూ పేదల భూములను ఆదివాసుల భూములను ఆదివాసి హక్కులను ఉల్లంఘిస్తూ గుంజుకుంటున్నారని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్నారని వారన్నారు. పేదల బడుగు బలహీన వర్గాల కోసం ఆదివాసి గిరిజనుల



కోసం పోరాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన విప్లవకారూలకు నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలు నిర్వహిస్తోంది. అమరవీరుల ఆశయాల సాధనలో పోరాడడమే వారికి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మండల గ్రామ నాయకులు కట్టి రాములమ్మ, సంధ్య, రాధ, నందు, హిడమ, పండు, ఉంగరావు, జోగారావు, లక్ష్మయ్య, రాము, నరసింహారావు, వెంకటేశ్వర్లు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ గడ్డపై ఎంపీ రఘురాంరెడ్డి నిరసన గర్జన.

- సీఈసీ రాజీనామా డిమాండ్‌తో ఇండియా కూటమి భారీ ర్యాలీ.

- తోటి ఎంపీలతో కలిసి రామ్‌లీలా మైదానానికి ప్రదర్శనగా తరలివెళ్లిన ఖమ్మం ఎంపీ.

ఖమ్మం నవంబర్ 01 మీ వార్త ప్రతినిధి:

న్యూఢిల్లీ ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా ఎన్నికల సంఘం తీరుపై నిరసన గళం వినిపించేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఢిల్లీ వీధుల్లో సాగిన ఇండియా కూటమి పోరాటంలో భాగస్వాములయ్యారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిరసిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన భారీ ర్యాలీలో తోటి ఎంపీలతో కలిసి



పాల్గొన్నారు.ఢిల్లీలోని బీకేఎస్ మార్గ్‌లో ఉన్న ఎంపీ క్వార్టర్స్ నుంచి బయలుదేరిన రఘురాంరెడ్డి ఇతర ఎంపీలతో కలిసి మింటో రోడ్--కనాట్ ప్లేస్ కూడలి మీదుగా రామ్‌లీలా మైదానానికి భారీ ప్రదర్శనగా తరలివెళ్లారు. ఇండియా కూటమికి చెందిన వివిధ పార్టీల నేతలు, ఎంపీలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ, సీఈసీ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, ఓటర్ల జాబితాల సవరణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలని ఇండియా కూటమి నేతలు



డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని స్పష్టం చేశారు. అనంతరం రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్నారు.

ఢిల్లీలో ఇండియా కూటమి పోరుబాట.


- రాంలీలా మైదానానికి బయలుదేరిన రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి.



ఖమ్మం నవంబర్ 01 మీ వార్త ప్రతినిధి: ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిరసిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి చేపట్టిన మెగా ర్యాలీకి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ముందస్తుగానే ఢిల్లీ చేరుకున్నారు.న్యూఢిల్లీలోని బీకేఎస్ మార్గ్‌లో ఉన్న ఎంపీ క్వార్టర్స్ నుంచి మింటో రోడ్ కనాట్ ప్లేస్ కూడలికి బయలుదేరిన వారులో అక్కడి నుంచి ఇండియా కూటమి నేతలు, కార్యకర్తలతో కలిసి భారీ ప్రదర్శనగా రామ్‌లీలా మైదానానికి చేరుకోనున్నారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత కోసం ఢిల్లీ వేదికగా గళమెత్తనున్న ఇండియా కూటమి పోరాటంలో భాగస్వాములైన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి వెంట భారీగా పార్టీ శ్రేణులు కదలిరానున్నాయి.

ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలకే బియ్యం విక్రయించాలి.

- జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్.



ఖమ్మం నవంబర్ 01 మీ వార్త: రాష్ట్ర ప్రభుత్వ పౌర సరఫరాల శాఖ ఆదేశాల ప్రకారం, జిల్లాలోని రైస్ మిల్లర్లు, హోల్ సేల్ వ్యాపారులు, రిటైల్ వ్యాపారులు, విక్రయ కేంద్రాలు బియ్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలకే విక్రయించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 26 కిలోల బ్యాగ్ ప్యాక్ బియ్యానికి కిలోకు గరిష్ట చిల్లర ధరలు బిపిటి (బీపీటీ) / కెఎన్ఎం (కే న్ ఎ) కిలో రూ. 66/-, ఆర్ఎన్ఆర్ (ర్ న్ ర్) / తెలంగాణ సోనా కిలో రూ. 74/-, హెచ్ఎంటీ (హెచ్ ఎం టి) / జెఎస్ఆర్ (జె ఎస్ ఆర్) కిలో రూ. 79/-గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ ధరల వివరాలతో కూడిన ప్రభుత్వ బ్యానర్ ను రైస్ మిల్లర్లు, హోల్ సేల్, రిటైల్ వ్యాపారులు, విక్రయ కేంద్రాల వద్ద వినియోగదారులకు కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ (పౌర సరఫరాలు) ఆదేశాల మేరకు, జిల్లా పౌర సరఫరాల అధికారి పట్టణంలోని బియ్యం విక్రయ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరలకే బియ్యాన్ని విక్రయించాలని, ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలని విక్రయదారులను హెచ్చరించారు. ధరల పట్టిక ప్రదర్శనలో లేదా నిర్ణయించిన ధరల అమలులో ఉల్లంఘనలు గుర్తిస్తే సంబంధిత నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వినియోగదారులు ఎవరైనా నిర్ణయించిన ధర కంటే ఎక్కువ వసూలు చేస్తే, ఆ విషయాన్ని వెంటనే జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం, ఖమ్మం దృష్టికి తీసుకురావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల సన్నేనములో బోదుల బండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి బ్యాచ్ 1975 1970 6 ఒకరిని ఒకరు ఆప్యాయంగా అలనాటి తీపి జ్ఞాపకాలు.





నేలకొండపల్లి నవంబర్ 01 మీ వార్త ఆర్ సి: నేలకొండపల్లి పూర్వ విద్యార్థుల సమ్మేలో బోదుల బండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి బ్యాచి 1975 1976 సమావేశం ఒకరిని ఒకరు ఆప్రాయంగా పలకరించుకొని ఆనాటి మధురస్తులు నెమరు వేసుకున్నారు తమకు చదువు చెప్పిన గురువులు ఒకరే ఉన్నారు కే నరసింహారావు వారిని ఆహ్వానించి వారిని ఘనంగా సత్కరించారు నూతన వస్తువులు అందజేశారు పాఠశాలకు జ్ఞాపకార్థం పాఠశాలలో మైకు ఇచ్చినారు వీడ్కోలు సమావేశంలో ఆప్యాయంగా మందలించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఎస్సై తోట వెంకటరావు విశ్రాంతి ఉపాధ్యాయుడు ఎల్ వెంకటరామిరెడ్డి. ఈ కార్యక్రమంలో ఏ రామదాసు, జే వెంకన్న, నారాయణ, టి శివరామకృష్ణ, రిటైర్డ్ టీచర్ కే మల్లయ్య, విశ్రాంతి బ్యాంకు ఉద్యోగి వై రామారావు, అండ్ భాస్కరరావు వాస్తు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.





కారేపల్లి నవంబరు 01 మీ వార్త ప్రతినిధి:

వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ఆదివారం మండలంలో వివిధ కార్యక్రమాలకు హాజరయ్యారు.

ఉసిరికాయలపల్లిలోని కోటమైసమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పర్స పట్టాభి రామారావు మాజీ శాసనసభ్యులకు ఆహ్వానం పలికి శాలువతో ఘనంగా సత్కరించారు.. అనంతరం కోటమైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆలయ అర్చకులు కైలాస శర్మ కుమారుడు శంకర్ శర్మ, శరణ్య నూతన దంపతులను రాములు నాయక్ ఆశీర్వదించారు. ఈసందర్భంగా నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వచనాలు అందించారు. మండల కేంద్రంలో ఉపాధ్యాయుడు కేలోత్ నరేష్ నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశానికి హాజరై లావుడియా వాగ్య నాయక్ నివాసంలో తేనెటు విందును స్వీకరించారు. ఉపాధ్యాయుడు నరేష్ నాయక్ నూతన గృహప్రవేశానికి వచ్చిన ఉపాధ్యాయుల ,వివిధ సంఘాల నేతలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర వీరన్న, జాల సాంబ, దారావత్ రాంజీ, భూక్య రాంకిషోర్, గుగులోత్ సురేష్,జర్పుల చందర్, ఉపాధ్యాయ సంఘాల నేతలు భూక్య శ్యామ్ లాల్, మాలోత్ ప్రతాప్ సింగ్, గుగులోతు రవీందర్ నాయక్, అజ్మీర వీరు నాయక్, రాజు నాయక్, బానోత్ మంగీలాల్ నాయక్ , కేలోత్ రాములు నాయక్, టిడిపి నాయకులు వాంకుడోత్ మత్రు, వాంకుడోత్ లక్ష్మణ్, అంగోత్ శంకర్, వార్డు సభ్యులు భూక్య కిషన్ తదితరులు పాల్గొన్నారు.

అకాల మృతి విద్యారంగానికి తీరని లోటు - ఉపాధ్యాయ సంఘాల నాయకులు.

కారేపల్లి నవంబర్ 01 మీ వార్త ప్రతినిధి: కారేపల్లి తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల మాజీ ప్రిన్సిపల్ దారా సావిత్రి అకాల మృతి విద్యారంగానికి తీరని లోటని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సావిత్రి సంతాప సభను ఆదివారం ఖమ్మం పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో గల వంశీకృష్ణ ఫంక్షన్ హాల్‌లో కుటుంబ సభ్యులు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు హాజరై మాట్లాడుతూ.. సావిత్రి మృతి తమను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఆలస్యంగా సంతానం కలిగినప్పటికీ పాఠశాలలోని విద్యార్థులందరినీ తన బిడ్డలుగా భావించి ఆప్యాయతతో చూసుకునేవారని గుర్తుచేశారు.ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా బాధ్యతగా భావించి విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని కొనియాడారు.సావిత్రితో కలిసి పనిచేసిన పలువురు ఉపాధ్యాయులు ఆమెతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. విధుల పట్ల ఆమె చూపిన నిబద్ధత,క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల కనబరిచిన ఆప్యాయత,సహచర ఉపాధ్యాయులతో ఉన్న సత్సంబంధాలను స్మరించుకున్నారు.ఆమె సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మృతురాలి భర్త ఉపేందర్,బిఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్, ఖలీల్ ఉల్లాఖాన్, సీనియర్ జర్నలిస్ట్ పగడాల నాగేశ్వరావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, తోటి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

82వ పుట్టినరోజు ఘనంగా జరుపుకున్న వనమా వెంకటేశ్వరరావు.

- మొక్క నాటి శుభాకాంక్షలు తెలిసిన మొక్కల రాజశేఖర్.

కొత్తగూడెం నవంబరు 01 మీ వార్త ఆర్ సి:



మానవత్వం మూర్తి బీభవించిన మంచి మనిషి ప్రతి వారిని ఆత్మీయుడిగా భావించే మానవతా మూర్తి ఇక్కడ సమస్య ఉన్న ఆ సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేసే కృషివలుడు నిరాడంబరుడు స్వార్థ సేవా తత్వం వరుడు నిజమైన ప్రజానాయకుడు తొలి, మలి, తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటాలు సాగించిన పోరాట యోధుడు, నిష్కల్మషమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి, ప్రజా సంగ్రామ శక్తి, మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వర 82వ పుట్టినరోజు శుభాకాంక్షలతో మొక్కలు నాటిన మొక్కల కె ఎన్ రాజశేఖర్, పారుల్ సీనియర్ రాజకీయ నాయకులు,మాజీ మంత్రివర్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు పుట్టినరోజుకి శుభాకాంక్షలు తెలుపుతూ కొత్తగూడెం లో వేప, అల్లనేరెడు మొక్కలు నాటి పచ్చని శుభాకాంక్షలు తెలిపిన ప్రతిరోజు మొక్కలు నాటుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీచే 114వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రశంసలు పొందిన మొక్కల కె. ఎన్ రాజశేఖర్, ప్రకృతి హరిత దీక్ష కురాలు పారుల్,

పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు అందరు టీంగా పని చేయాలి

పోలింగ్ రోజు చాలా ముఖ్యమైనది.:

జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల

పిఓలు,ఏపిఓలు,ఓపిఓలలు అందరు చిత్తశుద్ధితో బాధ్యతగా ఎన్నికలు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పేర్కొన్నారు. శనివారం ముప్పాళ్ల లో 2 వ సాధారణ ఎన్నికలు, స్థానిక సంస్థలు ఎంపీటీసీ ,జడ్పీటీసీ ఎన్నికల పి ఓ,ఏ పి ఓలు,ఓ పి ఓ ల కు 2 వ విడత శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి ఓ లు,ఏ పి ఓలు,ఓ పి ఓ లు అందరు చిత్తశుద్ధితో ఎన్నికలు విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..

జర్నలిస్టుల సంక్షేమం హక్కుల సాధనే టీజేఎఫ్ లక్ష్యం.

- సమిష్టి కృషితోనే సమస్యలకు పరిష్కారం.

- జర్నలిస్టుల ఉద్యమ స్ఫూర్తి అల్లం నారాయణ.

- జిల్లాలో 1,200 అక్రిడిటేషన్ కార్డుల మంజూరు.

- టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి.





ఖమ్మం నవంబర్ 01 మీ వార్త ప్రతినిధి:

జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ టీజేఎఫ్ నిరంతరం పనిచేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పేర్కొన్నారు. సమిష్టి కృషి, ఐక్యతతోనే జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. సంస్థ కార్యాలయంలో నినాదం పత్రిక ఆక్రీడేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నాయకత్వం ఎల్లప్పుడూ ముందుండి పోరాడాలని సూచించారు. జిల్లాలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర పోషించిందని, అల్లం నారాయణ నాయకత్వంలో కొద్దిమందితో ప్రారంభమైన సంఘం నేడు రాష్ట్రవ్యాప్తంగా బలమైన జర్నలిస్టు సంఘంగా ఎదిగిందని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో టీజేఎఫ్‌కు ఒక్కరి ప్రాతినిధ్యం మాత్రమే ఉన్నప్పటికీ, చిన్నా పెద్దా పత్రికలనే తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ కార్డు మంజూరు చేయాలనే లక్ష్యంతో పోరాడామని తెలిపారు. అధికారులతో దశలవారీగా చర్చలు జరుపుతూ సమన్వయంతో వ్యవహరించడం ద్వారా జిల్లాలో 1,200 అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు కృషి చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్తంభమైన జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలిచినప్పుడే పాత్రికేయ వృత్తికి నిజమైన గౌరవం లభిస్తుందని అన్నారు. పరిశోధనాత్మక వార్తలతో ప్రజా సమస్యలను, అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకురావడంలో ఆదినారాయణ చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో టీజేఎఫ్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నినాదం పత్రిక జిల్లా, మండల స్థాయి రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, నినాదం బ్యూరో ఇన్‌చార్జి బిక్కి గోపి, స్టాఫర్ నరసింహారావు, సంగమేశ్వర ప్రసాద్, సత్తుపల్లి ఆర్ సి ఇంచార్జీ ధూపాటి నరేష్ రాజు, వెంకయ్య, పాషా, మహేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తుల సమస్యల పై ఐక్యంగా పోరాడుతాం: మోకు దెబ్బ నాయకులు.

- సింగరేణి మండల కమిటీ ఎన్నిక.

కారేపల్లి నవంబర్ 01 మీ వార్త ప్రతినిధి:



గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాడుదామని ఖమ్మం జిల్లా మోకు దెబ్బ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, రాష్ట్ర గౌడ సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ మారుతి బాబు లు పిలుపునిచ్చారు. సింగరేణి మండల మోకు దెబ్బ మహాసభ ఆదివారం కారేపల్లి లో జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల జీవనోపాధికి ఆధారమైన తాటి, ఈత చెట్లను రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వ భూముల్లో, చెరువు గట్లపై తాటి మొక్కలను నాటాలని, ఉన్న చెట్లను నరికివేయకుండా కఠిన చట్టాలు తేవాలన్నారు. గీత కార్మికులు తాము సేకరించిన కల్లును గౌరవప్రదంగా విక్రయించేందుకు మండల కేంద్రాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో కల్లు డిపోలను ఏర్పాటు చేయాలని కోరారు. వృత్తి రీత్యా చెట్లు ఎక్కుతూ ప్రమాదవశాత్తు కిందపడి మరణించినా, శాశ్వత వికలాంగులైన గీత కార్మికుల కుటుంబాలకు ఇచ్చే ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచాలని, ఎలాంటి జాప్యం లేకుండా ఎక్స్‌గ్రేషియా వెంటనే అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. 50ఏండ్లు నిండిన ప్రతి గీత కార్మికునికి గీత కాత్తిగత పెన్షన్ మంజూరు చేయాలన్నారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.


గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక.

సింగరేణి మండల గౌడ సంఘ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఆరెళ్ళ రవి గౌడ్, ఉపాధ్యక్షులు గా గౌని అర్జున్ గౌడ్, కార్యదర్శిగా గడ్డం వెంకట్ గౌడ్, జనరల్ సెక్రటరీగా బండి వెంకట్ గౌడ్, కోశాధికారిగా తోడేటి రమేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. నూతనంగా కమిటీ రాజకీయాలకు అతీతంగా మండలంలోని గౌడ కులస్థులందరినీ ఏకతాటిపైకి తెచ్చి, స్థానికంగా ఉండే సమస్యలపై నిరంతరం పోరాడాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దొంగనా రవీందర్, పోలగాని శ్రీనివాస్, పాసిన్ని నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

ఉచిత వైద్య శిబిరం కు విశేష స్పందన.

- జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.





ఖమ్మం 01 నవంబర్ మీ వార్త ప్రతినిధి: జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం కు విశేష స్పందన లభించింది.కాలేయ ఆరోగ్యంపై అవగాహన 100 మందికి ఉచిత హెపటైటిస్-బి టీకాల పంపిణీ చేపట్టారు.కాలేయ సంబంధిత వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత హెపటైటిస్-బి టీకా లివర్ ఫైబ్రోస్కాన్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సునీల్ కుమార్ జంగాల ఎండి డి ఎం, డాక్టర్ స్వాతి జంగాల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ శిబిరానికి విచ్చేసిన 100 మంది బాధితులకు ఉచితంగా వైద్య పరీక్షలు కన్సల్టేషన్ నిర్వహించారు. ఫైబ్రోస్కాన్ 50 నిర్వహించారు.మొత్తం 31 మందికి ప్రాణాంతక హెపటైటిస్-బి నుండి రక్షణ కల్పించేలా ఉచిత టీకాలను వేయడం జరిగింది.శిబిరంలో జంగాల రాజేశ్వర్‌రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా టీకాలు కిట్లు వైద్య సేవలను ప్రజలకు ఉచితంగా అందించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాలకు చెందిన అనేకమంది రోగులు వైద్య శిబిరానికి తరలిరావడం విశేషం. ఈ వైద్య శిబిరానికి విశేషమైన స్పందన లభించింది. డాక్టర్ జంగాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య బృందం నిర్వహిస్తున్న వైద్య శిబిరం కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

ఖైరతాబాద్ లో మారుతున్న సమీకరణాలు



హైదరాబాద్ : రాజకీయం ఎపుడూ ఒకేలా ఉండదు. అది మారుతూ ఉంటుంది. ప్రజాభిప్రాయం నిరంతరం గతులు మార్చుకుంటుంది. 2023లో కేసీఆర్ ఓడిపోగానే ఆయన పని అయిపోయింది అని అన్న వారు ఉన్నారు. 2024 లో లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి ఒక్క పార్లమెంట్ సీటు కూడా రాలేదు, ఆ తరువాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రెండు ఎమ్మెల్యే సీట్లకు జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ కి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. కానీ అది నిజం కాదని తాజాగా ఖైరతాబాద్ లో ఒక ప్రముఖ సర్వే సంస్థ ఆర్ఆర్ నిర్వహించిన దాంట్లో తేలింది. ఇందులో విశ్లేషణలు చూస్తే కనుక బీఆర్ఎస్ దే మరోసారి తెలంగాణాలో అధికారం అన్నది తేలుతోంది. లిట్మస్ టెస్ట్ గా రేపు జరగబోయే ఖైరతాబాద్ ఉప ఎన్నికల ఫలితం ఉండబోతోంది అని ఈ సర్వే స్పష్టం చేసింది.

ఖైరతాబాద్ ఉప ఎన్నికల గురించి జనాభిప్రాయాన్ని ఆర్ ఆర్ సర్వే చాలా లోతుల్లోకి వెళ్ళి రాబట్టింది. దానిలో కేసీఆర్ పాలన గురించి జనాలను ప్రశ్నించినపుడు అత్యధిక శాతం ఆయన హయాంలో బాగుంది అని చెప్పారు. అంతే కాదు 2028 లో జరిగే ఎన్నికల్లో సీఎం ఎవరు అంటే కేసీఆర్ అని ఏకంగా 53.84 శాతం మంది ఓటేశారు. ఇక ప్రస్తుతం సీఎం గా ఉన్న రేవంత్ రెడ్డికి 20.87 శాతం మద్దతు తెలిపితే బీజేపీ ఫైర్ బ్రాండ్, కేంద్ర మంత్రి బండి సంజయ్ తదుపరి సీఎం అంటూ కేవలం 14.30 మంది చెప్పారు. మరో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి 4.39 శాతం లభించింది. ఈ సర్వే ప్రకారం చూస్తే కనుక అందరి కంటే చాలా దూరంలోనే కేసీఆర్ నిలిచి తెలంగాణా ప్రజల అభిమానం అందుకున్నారు అని అర్ధం అవుతోంది. అంతే కాదు కేసీఆర్ పరిపాలన ఉత్తమంగా ఉందని, అభివృద్ధి సంక్షేమం ఆయన హయాంలోనే బాగా జరిగాయని ఖైరతాబాద్ జనాలు బల్ల గుద్ది మరీ చెప్పారు. ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే రెండు సార్లు సీఎం గా చేసిన కేసీఆర్ కి మద్దతుగా 57.14 శాతం మంది నిలిచారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి రెండున్నరేళ్ళ పాలన బాగుందని 21.97 శాతం మంది మాత్రమే మద్దతు ఇవ్వడం విశేషం. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తాము చెప్పుకుంటున్నట్లుగా తెలంగాణాలో అభివృద్ధి సంక్షేమం పట్ల జనం అంత సంతృప్తిగా లేరు అన్నది రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఒక కీలక నియోజకవర్గం. రాజకీయంగా చైతన్యవంతమైన ఖైరతాబాద్ లో ఓటర్ల మనోభావాలు తెలియచేశాయని అంటున్నారు.

ట్రెజరీ శాఖలో 36 సంవత్సరాల విశిష్ట సేవలందించిన

మన్నెపల్లి వెంకటేశ్వరరావు కామ్రేడ్ మృతి తీరని లోటు.

- తెలంగాణ ఉద్యమాలు క్రియాశీలక పాత్ర.

- ఏలూరి శ్రీనివాసరావు.



ఖమ్మం నవంబర్ 01 మీ వార్త ప్రతినిధి: ట్రెజరీ శాఖలో సుమారు 36 సంవత్సరాల పాటు సుదీర్ఘమైన, విశిష్టమైన సేవలందించి, సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా పదవీ విరమణ పొందిన ఆప్తులు మన్నెపల్లి వెంకటేశ్వరరావు గుండెపోటుతో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు.ఈ సందర్భంగా వారి పార్థివ దేహానికి ఏలూరి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, కార్యవర్గ సభ్యులు, టీఎన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాసరావు, మల్లెల రవీంద్ర ప్రసాద్, గంగవరపు నరేంద్ర, తాళ్లూరు శ్రీకాంత్, పెద్దినేని రాధాకృష్ణ, శ్రీనివాసరావు, ట్రెజరీ శాఖ నుండి వి సత్యనారాయణ, దుర్గా ప్రసాద్, ఎన్ వి కృష్ణారావు, ఎస్.కె ఖాజామియా, విఠల్ రెడ్డి, ఎమ్ వెంకటేశ్వరావు, ఉమామహేశ్వరరావు, బానోత్ దస్రు, ప్రసన్నకుమార్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, రామకృష్ణ,రామ్మూర్తి, కృష్ణకుమారి, రాజా సాహెబ్, రవిచంద్ర, ప్రవీణ్, సౌజన్య, జ్యోతి, ఖమ్మం జిల్లా రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ నుండి సుబ్బయ్య, వై వెంకటేశ్వర్లు, వేణు,రమణ యాదవ్, కల్యాణ నాగేశ్వరావు, రవికుమార్,పి.పుల్లయ్య, రవికుమార్, జిల్లా నాయకులు, ట్రెజరీ శాఖ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని మన్నెపల్లి వెంకటేశ్వరరావు భౌతికకాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మన్నెపల్లి వెంకటేశ్వరరావు ట్రెజరీ శాఖలో 36 సంవత్సరాల పాటు అంకితభావంతో, నిబద్ధతతో పనిచేసి ఉద్యోగ వర్గాల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక లావాదేవీలు, ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్ల చెల్లింపులు వంటి కీలకమైన బాధ్యతలు నిర్వహించే ట్రెజరీ శాఖలో సుదీర్ఘకాలం పనిచేస్తూ, తన విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, సమయపాలనకు ప్రాధాన్యతనిచ్చారని కొనియాడారు. అధికారిగా మాత్రమే కాకుండా సహచర ఉద్యోగులకు ఆప్తుడిగా, స్నేహశీలిగా, ఆపదలో అండగా నిలిచే వ్యక్తిగా ఆయన అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, సహచరులతో ఆత్మీయ సంబంధాలను కొనసాగించేవారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వెంకటేశ్వరరావు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని, సకల జనుల సమ్మెతో పాటు ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక ఉద్యమ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఖమ్మం జిల్లాలో జరిగిన ఉద్యమ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొని, ఉద్యమ నాయకుడిగా మంచి గుర్తింపు సంపాదించుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆయన చేసిన సేవలు, ఉద్యోగుల హక్కుల సాధన కోసం చూపిన చొరవ ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు.36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎన్నో సేవలందించి, ఉద్యోగుల ఉద్యమాల్లోనూ తనదైన ముద్ర వేసిన ఒక మంచి సహచరుడిని, ఉద్యమ స్ఫూర్తి కలిగిన నాయకుడిని కోల్పోవడం ఉద్యోగ లోకానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.వారి అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

బట్టు గోరి చిత్రపటానికి
నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.



కామేపల్లి నవంబర్ 01 మీ వార్త ప్రతినిధి: కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు బట్టు రాంజీ సతీమణి బట్టు గోరి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం నిర్వహించిన ఆమె దశదిన కర్మ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం తదితరులు పాల్గొని గోరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను,బట్టు రాంజీ ని పరామర్శించారు.ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏపూరి మల్లికార్జున్, సర్పంచ్ ధరావత్ కంసేలి, ధరావత్ ప్రసాద్, నాయకులు బానోత్ మత్రు, లక్ష్మణ్, భట్టు నాను, గుగులోత్ గోపి, వీరన్న, బట్టు రమేష్, బట్టు భాస్కర్, పెంట్య, రామ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను
వేగవంతం చేయాలి మాజీ ఎమ్మెల్యే సండ్ర.



సత్తుపల్లి నవంబర్ 01 మీ వార్త టౌన్ రిపోర్టర్: సత్తుపల్లి ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.సత్తుపల్లి లోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఓటరు నమోదులో ఏవైనా సమస్యలు ఎదురైతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాన్ని సంప్రదించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సండ్ర వెంకటవీరయ్య కోరారు.

చదువు విలువ తెల్పిన కస్తూర్బా విద్యాలయం.

ఘనంగా కేజీబీవీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



కారేపల్లి నవంబర్ 01 మీవార్త ప్రతినిధి: చదువు మానివేసిన విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపిన కస్తూర్బా విద్యాలయం ఆడ పిల్లల చదువు విలువ తెల్పిందని కారేపల్లి కస్తూర్బా విద్యాలయ విశ్రాంత స్పెషల్ ఆఫీసర్ బుగ్గవీటి సుదర్శన్రావు, డైట్ కళాశాల అధ్యాపకులు ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. కారేపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయ 2010-11 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సమ్మేళనం విద్యార్థుల గత పరిస్థితి, నేటి పరిస్థితి ని తెలిపి ఉద్వేగ భరితులైనారు. తాము జీవితాలల్లో నిలదొక్కుకోవటానికి కస్తూర్బా విద్యాలయం బాటలు వేసిందని పూర్వ విద్యార్థినులు విరించారు. తమ కుటుంబాలను తీర్చిదిద్దుకోవటంలో అప్పటి గురువుల పాత్రను, అనాటి జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా అప్పటి స్పెషల్ ఆఫీసర్ బుగ్గవీటి సుదర్శన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు, వారి కుటుంబాలు సమాజంలో ఉ న్నతి స్థితికి ఎదిగితే అనందించింది చదువు చెప్పిన గురువులే అని అన్నారు. చదువు చెప్పిన గురువులను గుర్తుంచుకోని సన్మానించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కే.రమా, రిహానాబేగం, నాగమణి, భానుమతి, షహీనా బేగం, స్వరూప, పూర్వ విద్యార్థులు ఆవుల మౌనిక, జ్యోతి, రేణుక, నాగమణి, రమ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో 700 మందికి పైగా వైద్య సేవలు.

- మూడు రోజుల పాటు విజయవంతంగా కొనసాగిన శ్రీ రామదాసు స్వాస్థ్య సేవా యాత్ర -- 2026.

- రక్తహీనత, పోషకాహార లోపం, మధుమేహం, క్షయవ్యాధి కేసులు గుర్తింపు.

చర్ల నవంబర్ 01 మీ వార్త ప్రతినిధి:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మారుమూల గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను చేరువ చేయడమే లక్ష్యంగా నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ (ఎన్ఎంఓ) తెలంగాణ ఆధ్వర్యంలో, సేవా భారతి, వనవాసి కళ్యాణ పరిషత్ సహకారంతో నిర్వహించిన మూడు రోజుల శ్రీ రామదాసు స్వాస్థ్య సేవా యాత్ర -- 2026 విజయవంతంగా ముగిసింది. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో నిర్వహించిన ఈ వైద్య సేవా కార్యక్రమం ద్వారా 700 మందికి పైగా గిరిజనులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య విద్యార్థులు, ఇంటర్న్‌లు, పీజీ వైద్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొని గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలపై వైద్య సంప్రదింపులు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.

వైద్య పరీక్షల్లో పలు ఆరోగ్య సమస్యలు గుర్తింపు

మూడు రోజుల పాటు నిర్వహించిన వైద్య శిబిరాల్లో గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న పలు ఆరోగ్య సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా 83 మందిలో రక్తహీనత గుర్తించగా, వారిలో ఆరుగురికి తీవ్రమైన రక్తహీనత ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అదేవిధంగా 35 మందిలో అధిక రక్తపోటు, 19 మందిలో మధుమేహం, ఐదుగురిలో క్షయవ్యాధి లక్షణాలు లేదా కేసులు గుర్తించారు. మరోవైపు చిన్నారుల్లో పోషకాహార లోపం, తక్కువ బరువు సమస్యలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు.

చర్మవ్యాధులు, గజ్జి, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు ముఖ్యంగా చిన్నారుల్లో కనిపించాయి. కంటిశుక్లం, ఇతర దృష్టి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న సుమారు 17 మందిని గుర్తించి, అవసరమైన వారికి ఉన్నత వైద్య కేంద్రాల్లో తదుపరి పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలని సూచించారు.

ఆరోగ్య అవగాహనపై ప్రత్యేక దృష్టి

వైద్య సేవలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పోషకాహారం, చిన్నారుల ఆరోగ్యం, అంటువ్యాధుల నివారణ, దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. పొగాకు, మద్యపానం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కొనసాగించాలని సూచించారు.

ప్రభుత్వ వైద్య కేంద్రాలకు అనుసంధానం

వైద్య శిబిరాల్లో గుర్తించిన రక్తహీనత, పోషకాహార లోపం, క్షయవ్యాధి, రక్తపోటు, మధుమేహం, కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం అందించేందుకు సంబంధిత ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుసంధానం చేయాల్సిన అవసరాన్ని నిర్వాహకులు గుర్తించారు. స్థానిక ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ప్రభుత్వ వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ బాధితులకు తదుపరి వైద్య పరీక్షలు, చికిత్స, పర్యవేక్షణ అందేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

సేవా భావంతో ముందుకు సాగిన వైద్య బృందం

వైద్య విద్యార్థులు పుస్తకాల్లో నేర్చుకున్న వైద్య విజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించడంతో పాటు, మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజారోగ్య సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ యాత్ర ఎంతగానో దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. వైద్య వృత్తిలో సామాజిక బాధ్యత, సేవా భావం, మానవీయ విలువలను పెంపొందించడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

ఈ సేవా యాత్ర విజయవంతానికి సహకరించిన సేవా భారతి, వనవాసి కళ్యాణ పరిషత్, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, స్వచ్ఛంద కార్యకర్తలు, దాతలు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ -- తెలంగాణ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇటువంటి వైద్య సేవా కార్యక్రమాలను మరిన్ని మారుమూల గిరిజన ప్రాంతాలకు విస్తరిస్తామని వెల్లడించారు.

నేటి నుండి కామేపల్లి
మండలం లో నట్టల నివారణ కార్యక్రమం.

- మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగులు.



కామేపల్లి నవంబర్ 01 మీ వార్త ప్రతినిధి: కామేపల్లి మండలం లో సోమవారం నుండి మండల పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడలలో సామూహిక నట్టల నివారణ కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు మండల పశు వైద్యాధికా రి డాక్టర్ జి.నాగులు ఆదివారం తెలిపారు. మండలం లోని పాడి రైతులు దూడలలో నట్టల నివారణ, ఆరోగ్యకరమైన పెరుగుదల కోసం సామూహిక నట్టల నివారణ కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు.ఈనెల 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం వల్లన కలిగే ప్రయోజనాలను వివరించా రు.నట్టల నివారణ, పెరుగు దల, ఆరోగ్యకరమైన,పోషక పదార్థాల మెరుగుదల, రో గనిరోధక శక్తి వృద్ధి చెందు తుందన్నారు. పాడి రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోని తమ దూడలకు పశువైద్య సిబ్బంది ద్వారా నట్టల నివారణ మందులు వేయించుకోవాలని ఆయన కోరారు.

కామేపల్లి లో అయ్యప్పలకు
నిత్యఅన్నదానానికి స్థల పూజ.

కామేపల్లి, నవంబర్ 01 మీ వార్త ప్రతినిధి:



కామేపల్లి లో శ్రీ గురు హరిహర అయ్యప్ప స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానా నికి ఆదివారం స్థల పూజ చేశారు.ఈనెల 11వ,తేదీ నుండి ప్రారంభం కానున్న అయ్యప్ప స్వామి దీక్షాపరు లకు 41 రోజుల పాటునిత్య అన్నదానం చేసేందుకు సంక ల్పించి ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు గొట్టుపర్తి రఘు తెలిపారు. వివిధ పనులలో ఉండి సమయా నికి అన్న ప్రసాదం లభించని మాలాధారులకు ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. దానికి స్థలాన్ని శుద్ధి చేసి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్, భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, మహంకాళి రామ నరసయ్య ప్రారంభించారు. కేశగాని నాగయ్య,బండి శ్రీనివాస్, తంగిళ్ళపల్లి తిరుపతిరావు, వార్డ్ మెంబర్ మెట్టు రాము, రవికుమార్, మనోజ్ కుమార్, శంకర్, కోటగిరి రాము, అయ్యప్ప భక్తులు, అమిరి బోయిన తిరపయ్య, తదితరులు పాల్గొన్నారు.

పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు అందరు టీంగా పని చేయాలి

పోలింగ్ రోజు చాలా ముఖ్యమైనది.:
జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల

పిఓలు,ఏపిఓలు,ఓపిఓలలు అందరు చిత్తశుద్ధితో బాధ్యతగా ఎన్నికలు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పేర్కొన్నారు. శనివారం ముప్పాళ్ల లో 2 వ సాధారణ ఎన్నికలు, స్థానిక సంస్థలు ఎంపీటీసీ ,జడ్పీటీసీ ఎన్నికల పి ఓ,ఏ పి ఓలు,ఓ పి ఓ ల కు 2 వ విడత శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి ఓ లు,ఏ పి ఓలు,ఓ పి ఓ లు అందరు చిత్తశుద్ధితో ఎన్నికలు విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. బారత రాజ్యాంగ లో ఎన్నికలు స్వచ్ఛగా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలని ఉందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించడం అదృష్టం గా బావించాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు మనందరం బాధ్యతగా పని చేయాలన్నారు. ముఖ్యంగా సున్నితమైన, అతి సున్నితమైన పోలింగ్ స్టేషన్లలో సిబ్బంది నియామకం, అక్కడ నిర్వర్తించాల్సిన విధులపై స్పష్టమైన అవగాహన కల్పించారు.పోలింగ్ రోజు చాలా ముఖ్యమైందని పి ఓ ఏపీ ఓపిఓలు అందరూ సమానంగా విధులు నిర్వహించాలన్నారు పోలింగ్ కేంద్రంలో ఏమైనా గొడవలు జరిగితే కూల్ గా ఉండాలన్నారు మీకు ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే అధికారి ఎంపీడీవో తాసిల్దారు పోలీస్ సిబ్బంది అందరూ ఉంటారని మీకు ఏమైనా అవసరమైతే వెంటనే సంబంధిత అధికారికి ఫోన్ ద్వారా తెలియజేయగలరు అని తెలిపారు.

హైకోర్టు జడ్జి సిద్ధిపేట జిల్లాలో పర్యటన

సిద్ధిపేట : రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ శరత్ శనివారం జిల్లాలో పర్యటించి జిల్లా కేంద్రంలోనీ సంతోషిమాత ఆలయం దగ్గరలో జువెనైల్ జస్టిస్ బోర్డును ప్రారంభించారు. జిల్లా కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బంది మరియు కోర్టుపనుల మీద వచ్చే ప్రజల సౌకర్యార్థం మెడికల్ డిస్పెన్సరీని ప్రారంభించి వసతులను పరిశీలించారు. అనంతరం కోర్టు భవనంలోని మూడో ఫ్లోర్ లో గల కాన్ఫరెన్స్ హాల్లో జ్యుడీషియల్ అధికారులతో జ్యుడీషియరీ రివ్యూ లో పాల్గొన్నారు. శనివారం కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్న అనంతరం జిల్లా కేంద్రానికి చేరుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ కె. శరత్ కు జిల్లా జడ్జి జి. సుదర్శన్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ లు పూల బోకే అందించి స్వాగతం పలికారు. పోలీసు వారు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అదనపు జడ్జి జయప్రసాద్, జిల్లా న్యాయ సేవాసాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య, అదన్నపు డిసిపి కుషాల్కర్, బార్ అసోసియేషన్ సభ్యులు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, న్యాయశాఖ, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌లో అలసత్వం వద్దు

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న

నంద్యాల, అక్టోబర్ 31 నంద్యాల మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న కోరారు. నవంబర్ 1న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకూడదని సూచించారు.ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డు లేదా ఆధార్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు తదితర ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం, ఓట్ల అభ్యర్థన నిషేధమని, ఓటర్లను వాహనాల్లో తరలించరాదని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లు, కెమెరాలను ఓటింగ్ గదిలోకి తీసుకెళ్లడం, ఓటింగ్ ప్రక్రియను చిత్రీకరించడం నిషిద్ధమన్నారు.పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు తలెత్తితే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని, సిబ్బంది విధులకు ఆటంకం కలిగించడం, గందరగోళం సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సంయమనం పాటిస్తూ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు సహకరించాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్ శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె. కళ్యాణి బాయి, ఎంఈ నాగభూషణం రెడ్డి, డీఈలు పవన్ కుమార్, రసూల్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, సీఎంఎం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి సామగ్రి అందజేత

నంద్యాల : మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నంద్యాలలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఎన్నికల అధికారి సంజయ్ కుమార్ స్వయంగా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన సామగ్రి సక్రమంగా అందిందో లేదో పరిశీలించారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

భూసేకరణ భూముల వివరాలు

భూ భారతి రికార్డుల్లో నమోదు చేయాలి

కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్ నాగర్ కర్నూల్ జిల్లా లో నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలుసాగునీటి ప్రాజెక్టులు, ప్రధాన కాలువల కోసం సేకరించిన భూముల వివరాలు నమోదు చేయాలి భూ భారతి పోర్టల్‌తో పాటు రెవెన్యూ రికార్డుల్లోనూ నమోదు తప్పనిసరి సంబంధిత మండలాల తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలని సూచనజిల్లాలో 75 గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియ ఇప్పటివరకు 15 గ్రామాల్లో పూర్తయిన రీ-సర్వే పనులు నీటిపారుదల శాఖకు బదిలీ చేసిన భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించాలి రీ-సర్వేలో సేకరించిన భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి కలెక్టరేట్‌లో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్‌సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య, భూసేకరణ ప్రత్యేక అధికారి అరుణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

చిట్టీల పేరుతో మోసం..

పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల ధర్నా



ఆసిఫాబాద్, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో చిట్టీల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. చిట్టీల పేరుతో డబ్బులు చెల్లించి, తమ సొమ్ము తిరిగి అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు ఆందోళనకు దిగారు.తమకు న్యాయం చేయాలని, చిట్టీల రూపంలో చెల్లించిన డబ్బులను వెంటనే తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు.చిట్టీ నిర్వాహకులుగా పేర్కొంటున్న రంకా ప్రకాష్, రంకా కళ్యాణి, రంకా సాయి నుంచి తమకు రావాల్సిన మొత్తాలను వెంటనే ఇప్పించాలని బాధితులు కోరారు. ఈ క్రమంలో బాధితులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.తమ కష్టార్జితాన్ని నమ్మకంతో చిట్టీలలో జమ చేశామని, ప్రస్తుతం డబ్బులు తిరిగి అందక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసుల జోక్యంతో బాధితులు ధర్నాను విరమించారు. చిట్టీలు నిర్వహించిన వారిని ఆసిఫాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

చర్ల మండల ఆదివాసీ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీ ఎన్నిక.

- మండల అధ్యక్షుడిగా శ్యామల రామారావు, ప్రధాన కార్యదర్శిగా సోయం శేషు ఏకగ్రీవ ఎన్నిక.
- ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి: ఏ టి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి నానమాద్రి సత్యనారాయణ.





చర్ల నవంబర్ 01 మీ వార్త ప్రతినిధి: చర్ల మండల ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీ ఏ) నూతన మండల కమిటీని ఆదివారం ఉంజుపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి నానమాద్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలు, సంఘ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నానమాద్రి సత్యనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు విడతల కరువు భత్యాన్ని మంజూరు చేయాలని కోరారు.

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితులు గ్రేడ్-2, వ్యాయామ ఉపాధ్యాయులకు అప్‌గ్రేడేషన్‌తో పాటు పదోన్నతులు కల్పించాలని, సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న పీజీహెచ్ పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఉపాధ్యాయులందరూ ఐక్యంగా పనిచేస్తూ సంఘాన్ని బలోపేతం చేయాలని, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ వివరాలు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బెండబోయిన సత్యనారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి కోర్స చిట్టిబాబు, జిల్లా కార్యదర్శి తోకల లక్ష్మిపతి, భద్రాచలం మండల బాధ్యులు పూనెం వెంకటరమణ సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్యామల రామారావు, ప్రధాన కార్యదర్శి: సోయం శేషు, ఉపాధ్యక్షులు: దేశ ధనలక్ష్మి, కోర్స హైమావతి, గౌరవ సలహాదారు: తుర్రం సావిత్రి సలహాదారు: పోడియం రామకృష్ణ, కోశాధికారి: మెండి రాజకుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు: కే. రాజబాబు, కారం సురేష్, సంయుక్త కార్యదర్శులు: ఎస్. శ్యాంకుమార్, తునికి పాండురాజు, మహిళా కార్యదర్శులు: ఎం. సుజాత, ఎం. వరలక్ష్మి, పి. సుగుణ, టి. లక్ష్మి, ఎం. జయమ్మ. కార్యవర్గ సభ్యులు: కనితి మురళీమోహన్, కాక సత్యనారాయణ, వల్లే వెంకట్రావు, తాటి శ్రీనివాసరావు, టి. శ్రీనివాసరావు, పి. రాజు శంకర్, ఎం. రాజు, ఎం. అశోక్, కె. నవీన్, ఎస్. దుర్గాభవాని, జి. బాలసత్య తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

భద్రాచలం గ్రామపంచాయతీ నిధులను ఉద్యోగి వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు బదిలీ చేయడంపై సమగ్ర విచారణ జరపాలి.

- రూ.23 లక్షల నిధుల వ్యవహారంపై కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు స్పందించాలి
-- సామాజిక బాధ్యతతో విచారణకు డిమాండ్.
- భద్రాద్రి యువజన అభివృద్ధి ఫోరం గౌరవాధ్యక్షుడు, ఓయూ జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్.





భద్రాచలం నవంబర్ 01 మన మీ వార

: భద్రాచలం గ్రామపంచాయతీలో ప్రజాధనం వినియోగం, బిల్లుల చెల్లింపులు, అత్యవసర పనుల పేరుతో నిధుల బదిలీకి సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరపాలని భద్రాచలం పౌరుడిగా డిమాండ్ చేస్తున్నాను. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఒక జూనియర్ అసిస్టెంట్ వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు పంచాయతీ నిధులు బదిలీ చేసినట్లు సంబంధిత ఆర్టీఐ సమాధానంలోని వివరాల ద్వారా వెల్లడవుతున్న నేపథ్యంలో, ఈ చెల్లింపులకు సంబంధించిన చట్టబద్ధతపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. అత్యవసర పనుల కోసం నిధులు వినియోగించామని చెప్పినంత మాత్రాన ప్రజాధనాన్ని ఏ విధంగానైనా బదిలీ చేయడానికి అనుమతి ఉన్నట్లు భావించరాదు.

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018తో పాటు వర్తించే ఆర్థిక నియమాలు, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గ్రామపంచాయతీ నిధులను వినియోగించాలి. వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు అడ్వాన్స్ రూపంలో నిధులు బదిలీ చేయడానికి సంబంధిత నిబంధనల ప్రకారం అనుమతి ఉందా? జిల్లా కలెక్టర్ లేదా ఇతర సమర్థ అధికారి నుంచి అవసరమైన ఉత్తర్వులు పొందారా? బదిలీ చేసిన మొత్తాలకు సంబంధించిన అసలు బిల్లులు, వౌచర్లు, పనులు పూర్తయినట్లు ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? ఖర్చు చేసిన మొత్తాలకు లెక్కలు సమర్పించి, అడ్వాన్స్‌ను సర్దుబాటు చేశారా? అనే అంశాలపై అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాలి.

అదేవిధంగా, ఆర్టీఐ సమాధానంలో పేర్కొన్న రూ.11,28,965 మొత్తానికి సంబంధించి రూ.9,72,905, రూ.2,27,790 అనే మొత్తాలు కనిపిస్తున్నాయి. ఈ మొత్తాల మొత్తం రూ.12,00,695 అవుతున్నందున, రూ.71,730 వ్యత్యాసానికి కారణం ఏమిటో సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలి. ఈ వ్యత్యాసం లెక్కల పొరపాటా, వేర్వేరు చెల్లింపులకు సంబంధించినదా లేదా మరేదైనా కారణం ఉందా అనేది అసలు రికార్డుల పరిశీలన ద్వారా తేల్చాలి.

అందువల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి తక్షణమే స్పందించి, సంబంధిత బ్యాంకు లావాదేవీలు, చెల్లింపు వౌచర్లు, బిల్లులు, అనుమతి ఉత్తర్వులు, పంచాయతీ తీర్మానాలు, అడ్వాన్స్ సర్దుబాటు వివరాలను పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నాను. విచారణలో నిధుల దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘన లేదా ఇతర అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. విచారణ నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకతను నిర్ధారించాలి.

ఇది ఏ వ్యక్తిపైనా ముందస్తుగా నేరారోపణ చేయడానికి ఉద్దేశించినది కాదు. ప్రజాధనం సక్రమంగా వినియోగించబడిందా లేదా అన్నది అధికారిక రికార్డుల ఆధారంగా తేల్చాలన్నదే నా ప్రధాన డిమాండ్. ప్రజల పన్నుల రూపంలో సమకూరే ప్రతి రూపాయికీ లెక్క ఉండాలి. భద్రాచలం గ్రామపంచాయతీ ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా ప్రస్తుత గ్రామపంచాయతీ కార్యదర్శి 569 అనే ఒక జిఓ తో 2023 కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి రెండు నెలల ముందర ఖమ్మం సింగరేణి మండల పంచాయతీ ఆఫీసర్ గా ఉన్న ఉద్యోగి భద్రాచలానికి అది కూడా గతంలో ఇదే భద్రాచలంలో కార్యదర్శిగా సంపూర్ణంగా నాలుగు సంవత్సరాలు పనిచేసిన వ్యక్తి మరల రావడం వెనక ఉన్నటువంటి చట్టబద్ధతను నేను ప్రశ్నిస్తున్న, సాధారణంగా గ్రూప్ 2 పోస్ట్ లో ఉన్న వ్యక్తి పంచాయతీ కార్యదర్శి గా రావాలంటే క్రమశిక్షణ చర్యలలో భాగంగానే రావాల్సి ఉంటుంది, మరి వీరు ఎలాంటి క్రమశిక్షణ చర్యలలో భాగంగా వచ్చారు అనేది తెలియాల్సి ఉంది,

అంతేకాకుండా ఇప్పుడు వీరికి వస్తున్న జీతం పంచాయతీ కార్యదర్శి హోదాలో వస్తుందా, లేక, మండల పంచాయతీ అధికారి ఎంపిఓ జీతం వస్తుంది, ఎందుకంటే ఉన్నత పదవులు ఉన్న జీతం ఇస్తూ క్రింది స్థాయి ఉద్యోగం చేయడం అంటే అది సమాన పనికి సమాన వేతనం కాదని లెక్క, రిటైర్ అయితే, పంచాయతీ కార్యదర్శి బెనిఫిట్స్ వస్తాయా, లేక ఎంపీఓగా, ఇతనికి బెనిఫిట్స్ వస్తా యా అనేది జిల్లా అధికారులు తెలపాల్సిన అవసరామ్ ఉంది, అంతేకాకుండా భద్రాచలంలో అక్రమ నిర్మాణం జరిగి ఏడంతస్తుల బిల్డింగ్ కూలిపోయినప్పుడు ఆ నిర్మాణానికి అనుమతి లేకుండా ఏడంతస్తులకు కట్టినప్పుడు నిలువరించకుండా వదిలేసిన పంచాయతీ సెక్రటరీని బాధ్యుడిగా చేసి శిక్షించాల్సిన అవసరం ఉందా ఇది జిల్లా అధికారులు తెలపాల్సిన అవసరం, అలాగే అక్కడ ఎలాంటి యాక్షన్ తీసుకోవాలి నేను ఇజ్జూ 32391 2025 కేసులో పిటిషన్ వేసినప్పుడు గౌరవనీయ స్థానానికి నిర్మాణం అక్రమం దాని సాగనివ్వము ముందుకు నడవలేము అక్కడితోనే నిలిపివేస్తాము అని హామీ ఇస్తే ఆ కేసు డిస్పోస్ చేశారు. కానీ హామీ అలాగే ఉంది, వెంటనే ఆ నిర్మాణానికి సంబంధించిన అక్రమార్కులు నిర్మాణాన్ని మొదలుపెట్టారు, ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శి పైన హైకోర్టులో కంటెంట్ ఆఫ్ కోర్టు పిటిషన్ వేయడం జరిగింది. దానికి సంబంధించి జిల్లా కలెక్టర్ వారి దగ్గర నుంచి కూడా నాకు చర్య తీసుకుంటున్నాము అని సమాధానం కూడా రావడం జరిగింది. ఇన్ని జూవాబు లేని అంశాలు, ఇన్ని చర్య రహితమైనటువంటి సంఘటనలు భద్రాచల గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతూ ఉంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు, అని నేను భద్రాచల పౌరుడుగా భద్రాద్రి యోజన అభివృద్ధి ఫోరం గౌరవ అధ్యక్షుడిగా, ఓయూ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడుగా ప్రశ్నిస్తున్నాను.

కేటీఆర్‌లో మార్పుకు కారణం ఏమిటీ



హైదరాబాద్ : గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇటీవల కాలంలో పదేపదే ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పొగుడుతున్నారు. తాజాగా తెలంగాణ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ చంద్రబాబు నాయకత్వాన్ని మరోసారి ఆకాశానికి ఎత్తేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉందని.. ఏపీ రాష్ట్రంలో కూడా ఇలానే ఉన్నప్పటికీ.. చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా పరిపాలిస్తున్న నేపథ్యంలో.. ఏపీలో కరువు అనేది కనిపించడం లేదని.. ప్రతికూల పరిస్థితులనూ తనకు అనుకూలంగా మార్చుకున్నారని.. అది చంద్రబాబు నాయకత్వానికి నిదర్శనం అని కేటీఆర్ అంటున్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా కరువు ఉందని.. కానీ తెలంగాణలో దాని తీవ్రత అధికంగా కనిపిస్తోందని.. దీనంతటికీ ప్రధాన కారణం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యమని కేటీఆర్ ఆరోపిస్తున్నారు.నీటిని సమర్థవంతంగా వాడుకోవడంలో చంద్రబాబు చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నారని.. రేవంత్ రెడ్డి నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నారని.. ఏపీ రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ.. నీటి నిల్వ.. నిర్వహణ విషయంలో చంద్రబాబు సమర్థత ప్రదర్శిస్తున్నారని.. రైతులను.. ప్రజలను ఆదుకుంటున్నారని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ.. రేవంత్ రెడ్డి మూర్ఖత్వం వల్ల.. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల.. ప్రణాళికలు లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం అవసరం లేదని.. కమిషన్ ఇస్తే సరిపోతుందని కేటీఆర్ వివరించారు. ప్రభుత్వ పనితీరు మీద రాజగోపాల్ రెడ్డి చేసిన కామెంట్లు బలమైన నిదర్శనమని కేటీఆర్ అన్నారు.కొండ సురేఖ తనకు క్షమాపణ చెప్పిన తీరుని కూడా కేటీఆర్ ప్రస్తావించారు. నిజం నిలకడగా ఉంటుందని.. మొన్న ఒక పత్రిక.. ఇప్పుడు కొండా సురేఖ క్షమాపణలు చెప్పారని వివరించారు. ఆమె ఇచ్చిన వివరణ చూడలేదని.. లేఖను పరిశీలించిన తర్వాత.. తమ న్యాయ బృందంతో చర్చించి.. తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. రాజకీయంగా కక్ష సాధింపు చేసేందుకు.. తమపై అసత్యాలు ప్రచార చేసిన ప్రతి ఒక్కరు.. పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని కేటీఆర్ అన్నారు.కేటీఆర్ మీద ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో కేసు నమోదు చేసింది. దీనిపై కూడా కేటీఆర్ స్పందించారు. త్వరలోనే రేవంత్ బోనులో నిలబడక తప్పదని హెచ్చరించారు. పరిపాలన చేయడం చేతగాక ప్రతిపక్షాల మీద విమర్శలు చేస్తూ.. రేవంత్ కాలం గడుపుతున్నారని.. కరువులోన రైతులను ఆదుకోవడంలో రేవంత్ విఫలమయ్యారని.. ఇతర రాష్ట్రాల నుంచి నేర్చుకోవాల్సిన విధానాలను ఒంట పట్టించుకోవాలని సూచించారు. గతంలో చంద్రబాబును కేటీఆర్ విమర్శించారు. కెసిఆర్ కూడా విమర్శించారు. ఇప్పుడు వాస్తవం తెలుసుకొని చంద్రబాబు పరిపాలనను కొనియాడుతున్నారు. కేటీఆర్ విషయంలో సురేఖ కైతే ఏ విధంగా జ్ఞానోదయం కలిగిందో.. చంద్రబాబు విషయంలో కూడా కేటీఆర్ కు అదే విధంగా జ్ఞానోదయం కలిగిందని టిడిపి నేతలు అంటున్నారు.